




# 10 ని తయారుచేయడం

## డాటీ బగ్ మరియు ఆమె డిజైన్స్


మీరు ఆడబగ్‌ని చూశారా?

ఆమె శరీరంపై చుక్కలు ఉన్నాయి.

మీరు ఎప్పుడైనా ఎన్ని చుక్కల గమనించారా?



ఎ. ప్రతి బగ్‌పై ఉన్నచుక్కల సంఖ్యను వ్రాయండి.











బి. చింతపండు గింజలు, గులకరాళ్లు, బటన్లు, బిందీలు మొదలైన వస్తువులతో కొన్ని చుక్కల డిజైన్లను తయారు చేయండి మరియు ప్రతి అమరికలో చుక్కల సంఖ్యను గుర్తించండి.




© NCERT not to be republished

సి. ఎరుపు బిందీల అమరిక ద్వారా ఏర్పడిన సంఖ్యలను గుర్తించి వ్రాయండి



## మనం ఆడుకుందాం

డి. మీ స్నేహితుడితో ఒక ఆట ఆడండి. పాచికలను దొర్లించండి. పాచికపై ఉన్న చుక్కల సంఖ్యతో సమానమైన చుక్కలున్న గడిలో రంగు నింపండి. మీ స్నేహితుడు నీవు ఒకరి తర్వాత ఒకరు పాచికను దొర్లిస్తూ ఆట ఆడండి.



రంగును ఎంచుకుని, దిగువ గడుల్లో నింపండి.

నా యొక్క రంగు

స్నేహితుడి యొక్క రంగు



ఎక్కువ సంఖ్యలో రంగు గడులు ఉన్న వారు గెలుస్తారు.

పిల్లలు లెక్కించకుండా సంఖ్యలను తక్షణమే గుర్తించడంలో సహాయపడటానికి చుక్కలు మరియు రంగుల ఫ్లాష్ కార్డులను ఉపయోగించండి. దీనిని సబిటైజేషన్ అంటారు. 1 నుండి 9 అంకెల చుక్కల నమూనాలతో అవసరమైన వివిధ డిజైన్‌లు, పరిమాణాలలో మరిన్ని కార్డులను రూపొందించండి.



© NCERT not to be republished

## మాయమయ్యే గుండీలు

గోలా అనే కోతి తనకు ఇష్టమైన నాలుగు బటన్ల చొక్కా ధరించింది. తోటలోకి వెళ్లి చాలా అరటిపండ్లు ఇష్టంగా తిన్నాడు. అప్పుడు ఏమి జరిగిందని మీరు అనుకుంటున్నారు?

చొక్కా గుండీలలో ఒకటి పైకి ఎగిరి దూరంగా పడింది. కానీ అతను అరటిపండ్లను తినకుండా ఉండలేకపోయాడు. అతను అన్ని గుండీలను ఒక్కొక్కటిగా కోల్పోయాడు.



నాలుగు

☐ గుండీలు



మూడు

☐ గుండీలు



రెండు

☐ గుండీలు



ఒకటి

☐ గుండీ



సున్నా

0 గుండీలు


చివర్లో చొక్కాపై మిగిలి ఉన్న బటన్ల సంఖ్యను గురించి చర్చించండి. వారి చుట్టూ సున్నా సంఖ్య ఉన్న వస్తువులను గుర్తించి వాటి పేర్లను చెప్పమని అడగండి. సున్నా కూడా ఒకటి, రెండు మరియు ఇతర సంఖ్యల మాదిరిగానే ఒక సంఖ్య అని పిల్లలకు అర్థమయ్యేలా చేయండి . సమతుల ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు అతిగా తినడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి పిల్లలతో చర్చించండి.




© NCERT not to be republished

చెట్టు కొమ్మపై కూర్చున్న పక్షుల సంఖ్యను రాయండి.












## '0' రాయండి





## ఆలోచించి చెప్పండి

ఎ. మీరు రాత్రి పూట ఎన్ని సూర్యులను చూస్తారు?

బి. మీరు మధ్యాహ్నం ఎన్ని చంద్రులను చూస్తారు?

ప్రతిసారీ ఒక వస్తువును తగ్గించడం ద్వారా సున్నా యొక్క ఆలోచనను చూపించడానికి మూర్త వస్తువులను ఉపయోగించండి. తరగతి గదిలో 0 బస్సులు ఉన్నట్లుగా ఏదైనా లేకపోవడం మరియు దాని సంఖ్యను 'సున్నా' అని పిలుస్తారని అర్థం చేయించండి. అలాగే పిల్లలను మొదట్లో 5 నుండి 0 వరకు మరియు తరువాత 9 నుండి 0 వరకు వెనుకకు లెక్కించమని ప్రోత్సహించండి



© NCERT not to be republished


## పదవ పుట్టినరోజు

ఇది ఆస్తా పదవ పుట్టినరోజు. వాళ్ల నాన్న ఆమె కోసం హల్వా తయారు చేశాడు. ఆమె తన స్నేహితులతో పుట్టినరోజు జరుపుకుంటుంది.






నాకు 9 సంవత్సరాలు. మరో 1 సంవత్సరం తర్వాత, నాకు 10 సంవత్సరాలు నిండుతాయి. కాబట్టి, 9 మరియు 1 కలిసి 10 అవుతుంది.



ఆమె తన పుట్టినరోజు ______ సందర్భంగా దీపాలను వెలిగించింది.

వస్తువుల సంఖ్యను లెక్కించండి మరియు వ్రాయండి.

















| పూసలు | లడ్డూలు | క్రేయాన్లు | అరటి పండ్లు | ఆకులు |
|---|---|---|---|---|
| | | | | |

## 10 జతల సంఖ్య

మన రెండు చేతులతో వేళ్ళ ఆట ఆడుకుందాం. ఒక విద్యార్థి కొన్ని వేళ్ళను చూపాలి. ఇంకొకరు మడిచిన ఇతర వేళ్ళను చూపించాలి.

నమూనాను అనుసరించి ఇచ్చిన పట్టికలో సంఖ్య జతలను వ్రాయండి.

| | | | |
|---|---|---|---|
|  |  | = |  |
| 1 | 9 | = | 10 |
|  |  | = |  |
| | | = | |
|  |  | = |  |
| | | = | |
|  |  | = |  |
| | | = | |
|  |  | = |  |
| | | = | |

© NCERT not to be republished



## మనం కార్డ్ ఆట ఆడుదాం




### నంబర్ కార్డ్‌లు (0 నుండి 10 వరకు సెట్‌లు)

అన్ని కార్డులను మూసి ఉంచాలి. ఒక విద్యార్థి ఒక కార్డును ఎంచుకొని దానిని తెరవాలి. వేరొక విద్యార్థి మరొక కార్డును తీసుకొని దాని ముఖం తెరిచాడు. కార్డుల జతలు మొత్తం కలిపితే 10 వస్తే, రెండవ విద్యార్థి ఆ రెండు కార్డులను తీసుకుంటాడు. మొదటి విద్యార్థి తిరిగి కార్డుని తీసుకుని తిరిగి ఆట మొదలు పెడతాడు.



## 20 వరకు లెక్కింపు









సిమ్రాన్ నాగ్‌పూర్‌లో ఉంటోంది. ఆమె నారింజ ప్యాక్ చేయడంలో తన తండ్రికి సహాయం చేస్తోంది. ఒక పెట్టెలో 10 నారింజ పళ్ళు పడతాయి.మనం నారింజ పండ్ల సంఖ్యను లెక్కిద్దాం.

| | | |
|---|---|---|
|  | 10 | 10 పది |
|  | 10 మరియు 1 | 11 పదకొండు |
|  | 10 మరియు 2 | 12 పన్నెండు |

పిల్లలు 5 మరియు 10 సంఖ్యల విభజనలను అర్థం చేసుకొని గుర్తుంచుకోవడానికి చర్చను నిర్వహించండి. ఉదాహరణకు, 5 యొక్క విభజనలను చేసేటప్పుడు ఉపాధ్యాయుడు 2 అని చెబితే, పిల్లవాడు 3 అని చెప్పాలి. అదే విధంగా, 10 యొక్క విభజనలు చేసేటప్పుడు ఉపాధ్యాయుడు 4 అని చెబితే, పిల్లవాడు 6 అని ప్రతిస్పందించాలి. పిల్లలు 10కి మించి లెక్కించడం ప్రారంభించే సమయం ఇది. మునుపటి సంఖ్య కంటే ఎల్లప్పుడూ ఒక సంఖ్య ఎక్కువగా ఉంటుంది అనే వాస్తవం వైపు దృష్టిని ఆకర్షించండి.



© NCERT not to be republished

| | | |
|---|---|---|
|  | 10 మరియు 3 | 13 పదమూడు |
|  | 10 మరియు 4 | 14 పద్నాలుగు |
|  | 10 మరియు 5 | 15 పదహేను |
|  | 10 మరియు 6 | 16 పదహారు |
|  | 10 మరియు 7 | 17 పదిహేడు |
|  | 10 మరియు 8 | 18 పద్దెనిమిది |
|  | 10 మరియు 9 | 19 పందొమ్మిది |
|  | 10 మరియు 10 | 20 ఇరవై |

© NCERT not to be republished

11–20 వరకు సంఖ్యలు వ్రాయండి .

| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 14 | | | | | 19 | |
| | | | | | | 17 | | | |
| 11 | | | | | | | | | 20 |
| | | 13 | | | | | 18 | | |
| | | | | 15 | | | | | |
| | 12 | | | | | | | 19 | |


© NCERT not to be republished

పది సమూహాలు మరియు యూనిట్లను ఉపయోగించి మూర్త వస్తువులను 20 వరకు లెక్కించడానికి పిల్లలకు సహాయం చేయండి. వారికి 20కి మించకుండా కొన్ని విత్తనాలు లేదా గుండీలను ఇవ్వండి. ముందుగా సంఖ్యను అంచనా వేయమని, తర్వాత సమూహం చేసి లెక్కించమని వారిని అడగండి. అంచనా ఎంత దగ్గరగా ఉంది? పిల్లలు తమ అంచనాలకు ఆధారం చెప్పనివ్వండి.



## లెక్కించు మరియు వ్రాయు

ఎ. లెక్కించి సమాధానాలను రాయండి.





బి. సంఖ్యను చూపించడానికి పదుల ఫ్రేమ్‌లకు రంగు వేయండి

**14**

**19**





**16**

సి. సంఖ్యలను వరుసగా వ్రాయండి.


| | | | |
|---|---|---|---|
| 1 | | 3 | |
| 8 | | 6 | |
| 9 | | | 12 |
| | 15 | | |
| | | | 20 |

© NCERT not to be republished

డి. చిత్రాలలో పది సమూహం చుట్టు వలయం గీయండి మరియు సంఖ్యతో సరిపోల్చండి.

| | |
|---|---|
|  | 17 |
|  | 16 |
|  | 20 |
|  | 10 |

ఇ. ఆడుతున్నప్పుడు ఒక స్నేహితుల బృందం కొన్ని టవర్లను నిర్మించింది.



i. ఎత్తైన టవర్‌ని టిక్ ✓ చేయండి.

ii. ఏ టవర్ ఎక్కువ బ్లాక్‌లను ఉపయోగించింది? అందులో ఉపయోగించిన బ్లాక్‌ల సంఖ్యను వ్రాయండి.

iii. అతి తక్కువ సంఖ్యలో బ్లాక్‌లను ఉపయోగించిన టవర్ ఏది? అందులో ఉపయోగించిన బ్లాక్‌ల సంఖ్యను వ్రాయండి.

© NCERT not to be republished

## మనం చేద్దాం

ఎ. అతి చిన్న సంఖ్యచుట్టూ వృత్తం గీయండి

i. 8, 12, 6 ii. 14, 11, 19

బి. అతి పెద్ద సంఖ్యచుట్టూ వృత్తం గీయండి

i. 16, 19, 11 ii. 11, 17, 9

సి. పంజా కింద దాచిన సంఖ్యలను కనుగొనండి.

| | |
|---|---|
| i. | __, 15, 16, __, 18 |
| ii. | __, 12, __, 14, 15 |
| iii. | 15, __, __, __, 19 |
| iv. | 13, __, 15, __, __ |



డి. పెద్ద నుండి చిన్న వరకు సంఖ్యలను వ్రాయండి.
11, 3, 16, 20, 13, 9


| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | |


ఏ సంఖ్య పెద్దదో నిర్ణయించుకోవడానికి పిల్లలను వారి మార్గాలను కనుగొననివ్వండి. అలా ఎందుకు నిర్ణయించుకున్నారో వారిని అడగండి. 11 కంటే 15 పెద్దదని పిల్లలు అర్థం చేసుకోవాలి, ఎందుకంటే ఇది 11 కంటే 4 ఎక్కువ. అదే విధంగా 20 వరకు ఉన్న ఇతర సంఖ్యలకు కూడా వారు తెలుసుకోవాలి.



© NCERT not to be republished

## ఇ. మనం లెక్కించి రాద్దాం






i. బ్లాక్‌ల సంఖ్య

ii. తెల్లని చుక్కల సంఖ్య

## ఎఫ్. 1 నుండి 20 వరకు ఉన్న సంఖ్యలను కలపండి.




ఇది జంతువా లేక పక్షా?




## ప్రాజెక్టు పని

ఎ. మీ పరిసరాలలో 10 సమూహాలుగా ఉన్న వాటిని కనుగొనండి. ఉదాహరణకు, 10 బిందీలను కలిగి ఉన్న బిందీ కార్డులు.

బి. పిల్లలను 10 నుండి 20 వరకు వారి స్వంత నంబర్ కార్డులను తయారు చేయమని చెప్పండి. వారు పాత కార్డు బోర్డులు, వ్యర్థ పదార్థాలు మొదలైన వాటిని ఉపయోగించవచ్చు.

10 కంటే ఎక్కువ వస్తువులను లెక్కించేటప్పుడు 10 సమూహాన్ని గుర్తించేలా పిల్లలను ప్రోత్సహించండి







© NCERT not to be republished